మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 348 మంగళవారం 06 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

## కరెంటు స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి



3

# జగన్ బ్యాచ్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ





- లిక్కర్ స్కామ్‌లో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది
- హైకోర్టులో విచారణ ఉన్నందున జోక్యం చేసుకోబోమని ధర్మాసనం స్పష్టం
- తదుపరి విచారణ ఈనెల 8కి వాయిదా

మన గళం, హైదరాబాద్ : ఏపీ లిక్కర్ స్కామ్‌లో జగన్ బ్యాచ్‌కు సుప్రీం కోర్టు ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసుకు సంబంధించి కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్పకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈనెల 7న ఏపీ హైకోర్టులో విచారణ ఉన్నందున జోక్యం చేసుకోబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. ముగ్గురిని అరెస్ట్ చేయాలనుకుంటే చేయవచ్చని చెబుతూ.. తదుపరి విచారణను సుప్రీం కోర్టు ఈనెల 8కి వాయిదా వేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నిందితులు కె.ధనంజయ రెడ్డి, పి.కృష్ణమో హన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప సుప్రీంను ఆశ్రయించారు. ఈ పిటిషన్స్‌పైన జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు (సోమవారం) విచారణ జరిపింది. అయితే ఏపీ హైకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉన్నందున ఎటువంటి మధ్యంతర ఉపశమనం కలిగించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎల్లుండి ఏపీ హైకోర్టులో విచారణ ఉన్నందున తాము వెంటనే జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. అయితే ఈ కేసుకు సంబంధించి ఈనెల 7న ఏపీ హై కోర్టులో విచారణ ఎలా సాగింది, హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుందనే విషయాన్ని తెలియజేయాలని.. ఆ తరువాత ఈనెల 8న దీనిపై తదుపరి విచారణ జరుపుతామని ధర్మాసనం వెల్లడించింది. అప్పటి వరకు అయినా అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉపశమనమైనా కలిగించాలంటూ ముగ్గురు తరపున న్యాయవాదులు కోర్టును కోరారు. కానీ అందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈనెల 7 వరకు కూడా మిమ్మల్ని మీరు రక్షించుకోలేరా అనే అభిప్రా యాన్ని వ్యక్తం చేసింది ధర్మాసనం. అరెస్ట్ చేయబోమంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అయినా స్టేట్‌మెంట్ ఇవ్వాలని ముగ్గురు నిందితుల తరపున న్యాయవాదులు కోరారు.




## భారత్‌లో భారీగా ఐఫోన్ల తయారీ

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: టెక్నాలజీ దిగ్గజం ఆపిల్, భారత్‌లో ఐఫోన్ల తయారీని గణనీయంగా పెంచేందుకు సిద్ధమవుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి దాదాపు 40 బిలియన్ డాలర్ల (సుమారు రూ.3.36

2

## పాకిస్థాన్ నాలుగు రోజులు నిలవదు



మన గళం, న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో యోగా గురువు బాబా రాందేవ్ పాకిస్థాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం తీవ్ర అంతర్గత

2



## ఉగ్రవాదంపై పోరులో భారత్‌తోనే రష్యా

మన గళం డెస్క్ : ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ మద్దతిస్తున్నట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ప్రధాని మోదీకి పుతిన్ ఫోన్ చేశారు. పహల్గామ్ దాడికి తీవ్రంగా ఖండిస్తున్నట్టు పుతిన్ తెలిపారు. పహల్గామ్ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

2

## దేశంలో మరో ఉగ్రదాడికి ప్లాన్





మన గళం, న్యూఢిల్లీ : ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లోని పలహ్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి యావత్ భారత దేశాన్ని కలిచి వేసింది. పచ్చని ప్రకృతిని ఆస్వాధించేందుకు వెళ్లిన సుమారు 28 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. మతాన్ని అడిగి మరీ ఒక్కొక్కరి దారుణం గా కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడి తరువాత జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు

2

## వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి



- కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రూ. 1.50 లక్షల కోట్ల అప్పు చేసిందన్న బొత్స
- మూడు టీవీ ఛానళ్లు, పేపర్లతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నారని విమర్శ

మన గళం, అమరావతి : గత ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణుడి చావుకు వంద కారణాలు ఉన్నట్టుగా... వైసీపీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ఈరోజు వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొత్స, గుడివాడ్ అమర్ నాథ్, ధర్మశ్రీ, బూడి

2




## సహకార స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకోవాలి

- భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించుకోవాలి

మన గళం, అమరావతి : ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత , ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. "నాగపట్నం

2

## వైసీపీకి బాలకృష్ణ స్ట్రాంగ్ వార్నింగ్



మన గళం, సత్యసాయి జిల్లా: రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. ఇవాళ(సోమవారం) హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ

2

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదు



మన గళం, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఏమాత్రం బాగాలేదని, తెలంగాణకు అప్పు పుట్టడం లేదని అన్నారు. రాష్ట్రానికి అప్పు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు కోసం ప్రభుత్వ అధికారులు బ్యాంకర్లను కలవడానికి వెళితే దొంగలను చూసినట్లు చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మనవాళ్లు ఎవరైనా ఢిల్లీకి వెళితే కనీసం అపాయింట్‌మెంట్ కూడా

2



2

## ఏపీలో మెటర్నిటీ లీవ్స్ భారీగా పెంపు

మన గళం, అమరావతి : మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మాతృత్వ సెలవులను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 120 మెటర్నిటీ లీవ్స్ ఇస్తుండగా.. వాటిని 180 రోజులకు పెంచింది. ఈ మేరకు సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతంలో ఇద్దరు పిల్లలకు మాత్రమే ప్రసూతి సెలవులు వర్తించేవి. కానీ తాజాగా విడుదల చేసిన జీవోలో ఆ కండిషన్‌ను తీసేసింది. ఎంతమంది పిల్లలను కన్నా మాతృత్వ సెలవులను పొందవచ్చని ఆ జీవోలో పేర్కొంది. ఈ నిబంధనలు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది.

## బిగ్ బాస్ యువతను తప్పుదారి పట్టిస్తోంది

సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ




మన గళం డెస్క్ : సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మరోసారి బిగ్‌బాస్ రియాలిటీ షోపై, హైదరాబాద్‌లో జరగనున్న అందాల పోటీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుపతిలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు కార్యక్రమాలు సమాజానికి, సంస్కృతికి హానికరమని ఆయన అభిప్రాయపడ్డారు. బిగ్‌బాస్ షో

2

## భారత్‌లో భారీగా ఐఫోన్ల తయారీ

లక్షల కోట్లు) విలువైన ఐఫోన్లను భారత్‌లో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చైనాతో పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్త తలు, అమెరికా విధిస్తున్న సుంకాల నేపథ్యంలో ఆపిల్ తన ప్రపంచ సరఫరా గొలుసును చైనా నుంచి ఇతర దేశాలకు తరలిస్తోంది. ఇందులో భాగంగా భారత్‌ను కీలక తయారీ కేంద్రంగా మార్చుకుంటోంది. ఈ భారీ ఉత్పత్తి పెంపు ద్వారా అమెరికాలోని ఐఫోన్ల డిమాండ్‌లో 80 శాతం వరకు భారత్ నుంచే తీర్చాలని, అలాగే వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత దేశీయ మార్కెట్ అవసరాలను పూర్తిగా తీర్చాలని ఆపిల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికం భారత్‌లో తయారైనవే ఉంటాయని ఆయన వెల్లడించారు. అమెరికా ప్రభుత్వం దిగుమతులపై విధిస్తున్న సుంకాల కారణంగానే ఉత్పత్తి వ్యూహాలను మార్చుకోవాల్సి వస్తోందని కుక్ తెలిపారు. ఐఫోన్ల తయారీ భారత్‌కు తరలిస్తుండగా, ఐప్యాడ్‌లు, మ్యాక్‌బుక్స్, ఆపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటి ఇతర ఉత్పత్తుల తయారీని వియత్నాంకు మళ్లిస్తున్నట్లు సమాచారం. అమెరికా సుంకాల వల్ల ప్రస్తుత త్రైమాసికంలో సుమారు 900 మిలియన్ డాలర్ల ప్రభావం ఉంటుందని యాపిల్ అంచనా వేస్తోంది. భారత ప్రభుత్వ ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం ద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం ఊపందుకుంది. ఈ అవకాశాన్ని ఆపిల్ అందిపుచ్చుకుంటోంది. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ. 2 లక్షల కోట్లకు చేరగా, ఇందులో ఆపిల్ వాటానే దాదాపు 70 శాతంగా ఉంది. తయారీతో పాటు, భారత్‌లో తమ రిటైల్ కార్యకలాపాలను కూడా ఆపిల్ విస్తరిస్తోంది. ఇప్పటికే ఉన్న రెండు స్టోర్లకు అదనంగా మరిన్ని స్టోర్లను ఈ ఏడాది ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

## పాకిస్థాన్ నాలుగు రోజులు నిలవదు



సంఘర్షణలతో సతమతమవుతోందని, తనంతట తానుగానే విచ్ఛిన్నమయ్యే పరిస్థితికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ అంతర్గత పరిస్థితులపై రాందేవ్ మాట్లాడుతూ, "పాకిస్థాన్ ఇప్పటికే అంతర్గత పోరాటాలతో కొట్టుమిట్టాడుతోంది. బలూచిస్థాన్ ప్రజలు తమ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కూడా పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది" అని అన్నారు. పాకిస్థాన్ సైనిక సామర్థ్యంపై మాట్లాడుతూ, "పాక్‌కు యుద్ధం చేసే శక్తి లేదు. ఒకవేళ భారత్‌తో యుద్ధం సంభవిస్తే, ఆ దేశం నాలుగు రోజులు కూడా నిలబడలేదు" అని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మనం కరాచీ, లాహోర్‌లలో గురుకులాలు నిర్మించాల్సిన అవసరం వస్తుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన అనంతరం, పాకిస్థాన్ నాయకత్వం భారత ప్రతీకార దాడుల గురించి తీవ్ర భయాందోళనలతో ఉందని బాబా రాందేవ్ అన్నారు. పాకిస్థాన్ తన సైన్యంపైనే నమ్మకం కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించారు.

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌తోనే రష్యా

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి మద్దతు ఇవ్వడానికి రష్యా తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం(మే 05) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫోన్ చేసి భారతదేశంలోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారన్నారు. అమాయక ప్రజల మరణాలకు ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పహల్గామ్ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ దారుణమైన దాడికి పాల్పడిన నిందితులను, వారికి సహకరించిన వారిని న్యాయం ముందు నిలబెట్టాలని పుతిన్ స్పష్టం చేశారు. భారతదేశం-రష్యా మధ్య ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి తమ నిబద్ధతను ఇద్దరు నాయకులు పునరుద్ఘాటించారు. 80వ విజయ దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధానమంత్రి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం చివర్లో భారతదేశంలో జరగనున్న వార్షిక శిఖరాగ్ర సమావేశానికి పుతిన్‌ను ఆహ్వానించారు.

## వైసీపీకి బాలకృష్ణ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు.

# దేశంలో మరో ఉగ్రదాడికి ప్లాన్

మొదటిపేజీ తరువాయి

అలర్ట్ అయ్యాయి. భారత్-పాకిస్తాన్ సరిహద్దులో నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైనికులు జరుతపున్న కాల్పులను భారత్ సైన్యం సమర్థవంతంగా తిప్పి కొడుతోంది. మరోవైపు ఉగ్రదాడిపై దర్యాప్తును ముమ్మరం చేసిన నిఘా వర్గాలు కీలక విషయాలను రాబడుతున్నారు. తాజాగా ఉగ్రవాదులు మరోసారి దాడులకు పాల్పడవచ్చని హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఈసారి భద్రతా దళాలు, పర్యాటకులు, సామాన్య ప్రజల టార్గెట్‌గా కాకుండా.. జైళ్లలో ఉన్న ఉగ్రవాదులు టార్గెట్‌గా దాడులు జరగవచ్చని హెచ్చరికలు జారీ చేశారు. శ్రీనగర్ సెంట్రల్ జైలు, జమ్మూలోని కోట్ బల్వాల్ జైలు వంటి జైళ్లపై ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో జైళ్ల భద్రతను మరింత పటిష్ఠం చేసింది సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్. ప్రస్తుతం జమ్ముకశ్మీర్ జైళ్లలో హై-ప్రొఫైల్ ఉగ్రవాదులు, ఓవర్ గ్రౌండ్ వర్కర్లు, ఉగ్ర సంస్థల స్లీపర్ సెల్ సభ్యులు ఉన్నారు. ఓవర్ గ్రౌండ్ వర్కర్లు ఉగ్రవాదులకు లాజిస్టికల్ సహాయం, ఆశ్రయం, రవాణాకి సాయం చేస్తూ వివిధ కేసుల్లో అరెస్ట్ అయ్యారు. వారి ద్వారా తమ సమాచారం బయటకు వస్తుందన్న కోణంలో ఉగ్రవాదులు జైళ్లను టార్గెట్ చేసినట్లు తెలిస్తోంది. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి దర్యాప్తులో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ ఉగ్రవాద సహచరులు నిసార్, ముష్తాక్‌లను ప్రశ్నించింది. గతంలో పూంచ్-రజౌరీలో ఆర్మీ వాహనంపై దాడి కేసులో వీరు అరెస్టయ్యారు. లష్కర్ ఏ తోయిబా సంస్థతో ఉన్న సంబంధాలు. స్థానిక ఉగ్రవాదులు ఎవరెవరు పాక్ ఉగ్రవాదులకు సహకరిస్తున్నారు. ఎక్కడ తలదాచుకుంటున్నారన్న కోణంలో విచారణ జరిపింది. గతంలో జమ్మూ శ్రీనగర్‌లో జరిగిన ఉగ్రదాడులు, ఆ దాడులకు సహకరించిన స్థానిక ఉగ్రవాదులు ఓవర్ గ్రౌండ్ వర్కర్లను ప్రశ్నిస్తూ ఉగ్రవేటను ముమ్మరం చేసిన తరుణంలో నిఘా వర్గాలు జైళ్ల భద్రతపై భద్రతా బలగాలను అప్రమత్తం చేసాయి. నిఘా వర్గాల హెచ్చరికలతో.. డైరెక్టర్ జనరల్ శ్రీనగర్‌లో భద్రతా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, జైళ్ల భద్రతపై చర్చించి భద్రతను కట్టుదిట్టం చేశారు.

# వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి

మొదటిపేజీ తరువాయి

ముత్యాల నాయుడు, కన్నబాబు, వరుదు కల్యాణి, శోభ హైమావతి, బొడ్డేడ ప్రసాద్ తదిత రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయ ంలో ఆయన కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో నే రూ. 1.50 లక్షల కోట్లు అప్పు చేసిందని విమర్శించారు. మళ్లీ పెళ్లి అన్నట్టుగా అమరావతి పనులకు పునఃప్రారంభం చేశారని ఎద్దేవా చేశారు. అమరావతికి వచ్చిన మోదీ ఏం ఇచ్చారని ప్రశ్నిం చారు. కూటమి నేతల ప్రచార పిచ్చితో సింహాచలం ఆలయం వద్ద ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పో యని అన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వం హత్యలేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చి నప్పటి నుంచి కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలే దని మండిపడ్డారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా జగన్ చూశారని బొత్స అన్నారు. చంద్రబాబు తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి 11 నెలల పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యమని అన్నారు. రాష్ట్రానికి ఏం మేలు జరిగిందో ప్రజలు గమనించాలని చెప్పారు. మూడు టీవీ ఛానళ్లు, మూడు పేపర్లతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు.

# సహకార స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకోవాలి

మొదటిపేజీ తరువాయి

జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను" అని పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది"... అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు.

# బిగ్ బాస్ యువతను తప్పుదారి పట్టిస్తోంది

మొదటిపేజీ తరువాయి

సమాజానికి ఏ మాత్రం ఉపయో గపడని కార్యక్రమమని నారాయణ విమర్శించారు. ఇది యువ తను తప్పుదారి పట్టిస్తోందని, కళారంగానికి సైతం కళంకం తెస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "బిగ్‌బాస్ వ్యవహారం చూస్తే.. చీప్ వ్యభిచారం వద్దు, కాస్ట్లీ వ్యభిచారం చేయండి అన్నట్టుంది" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. వివాహం కాని వారు ఒకే మంచం మీద పడుకోవడం వంటివి ప్రసారం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమాన్ని 24 గంటలు ప్రత్యక్ష ప్రసారం చేస్తే ఇంకా దారుణమైన దృశ్యాలు చూడాల్సి వచ్చేదని అన్నారు. బిగ్‌బాస్ షోను నిషేధించాలని తాను గత కొంతకాలంగా ప్రయత్నిస్తున్నానని నారాయణ తెలిపారు. ఈ విషయంలో పోలీసుల నుంచి జిల్లా కోర్టు వరకు సంప్రదించినా రెండేళ్లుగా తన పిటిషన్‌ను స్వీకరించలేదని, చివరికి హైకోర్టు స్పందించిందని చెప్పారు. తన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, బిగ్‌బాస్ నిర్వాహకులతో పాటు షో వ్యాఖ్యాత నాగార్జునకు కూడా నోటీసులు జారీ చేసిందని వెల్లడించారు. ప్రజలకు మేలు చేసేలా, ఈ కార్యక్రమాన్ని నిలిపివేస్తూ కోర్టు తీర్పు ఇస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన అందాల పోటీలపైనా నారాయణ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి పోటీలు మహిళలను కేవలం అందాల ప్రదర్శన వస్తువులుగా మార్చడమేనని ఆయన ఆరోపించారు. పనికిమాలిన వస్తువుల అమ్మకాల కోసం మహిళల అందాన్ని వాడుకుంటున్నారని అన్నారు. బిగ్‌బాస్ ఎంత హీనమైనదో, అందాల పోటీలు కూడా అంతేనని, ఈ రెండూ మహిళా జాతిని కించపరిచే కార్యక్రమాలని అభిప్రాయపడ్డారు. అందాల పోటీల వల్ల పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని చెప్పడం అవమానకరమని ఆయన విమర్శించారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదు

ఇవ్వడం లేదని, తెలంగాణ ప్రతినిధులను చెప్పులు కూడా ఎత్తుకు వెళతారేమో అన్నట్లుగా చూస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వంపై సమరం అని ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతున్నారని, కానీ ఎవరిపై చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం అంటే తాము ఒక్కరమే కాదని, అందరూ కుటుంబ సభ్యులే అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ప్రజలే తమకూ ఉద్యోగాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఉద్యోగ సంఘాల నాయకులు తమ యుద్ధం ప్రజల మీద చేయాలనుకుంటున్నారా అని నిలదీశారు. రాజకీయ నాయకుల చేతుల్లో పావులుగా మారవద్దని హితవు పలికారు. "అప్పు పుడితే నేను కూడా ఏదో ఒకటి తెచ్చి ఇచ్చేవాడిని. కానీ అప్పు పుట్టడం లేదు. ఎవరూ బజారులో నమ్మడం లేదు. స్వీయ నియంత్రణనే దీనికి పరిష్కారం. ఉన్నంతలో గౌరవంగా సంసారాన్ని నడిపితే మనల్ని బజారులో ఎవరైనా నమ్ముతారు. వీధికెక్కి రచ్చ చేసుకుంటే కుటుంబం పరువు బజారులో పడినట్లు మన పరిస్థితి అలాగే ఉంటుంది.

## ఏపీలో మెటర్నిటీ లీవ్స్ భారీగా పెంపు


మొదటిపేజీ తరువాయి

కాగా, కొత్తగా ఉద్యోగంలో చేరిన ప్రభుత్వ ఉద్యోగినులకు కూడా ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఇటీవల ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసింది. ప్రొబేషన్‌కు మాతృత్వ సెలవులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అప్పుడు గెజిట్ రిలీజ్ చేసింది. తాజాగా ఇద్దరు పిల్లలకే ప్రసూతి సెలవులు అన్న నిబంధనను కూడా తొలగించింది. సంతానోత్పత్తిని పెంచాలని ఏపీ సీఎం చంద్రబాబు చాలా రోజులుగా పిలుపునిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటును 1.5 శాతం నుంచి 2.1 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రోత్సహకాలు అమలు చేస్తామని ఇటీవల ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎన్ని కాన్పులైనా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అలాగే ఒక కుటుంబంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు చదువుకుంటున్నా అందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేస్తామని తెలిపారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# కరెంటు స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

-సిపిఎం పార్టీ నగర కార్యవర్గ సభ్యుడు విజయ రామాంజనేయులు డిమాండ్



మన గళం,కర్నూలు పాతబస్తీ : సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కరెంటు స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, వివిధ రకాలుగా కరెంటు బిల్లులు పెంచరాదని కోరుతూ కర్నూలు నగరం జోహరాపురం 18 వ వార్డులో శాఖ కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన వార్డు ప్రజలతో మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ వద్దు కరెంటు బిల్లులు పెంచరాదని ఉన్న సిపిఎం పార్టీ స్టిక్కర్లు వారి ఇండ్ల కు అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యవర్గ సభ్యులు విజయ రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని టిడిపి నాయకులు లోకేష్ గారు, కరెంటు మీటర్లు బిల్లులు పెంచమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రజలకు మాట ఇచ్చి మాట తప్పే విధంగా స్మార్ట్ మీటర్లను ప్రజలకు అంటగట్టే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ప్రజలను చైతన్యం చేస్తుందని అన్నారు, గత వైసిపి ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతులకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాన్ని వామపక్ష పార్టీల రైతు సంఘాల పోరాటాల వలన రైతులు చైతన్యవంతంగా ఉన్నారని తెలుసుకున్న టిడిపి నాయకత్వం స్మార్ట్ మీటర్లను పగలగొట్టి మా ప్రభుత్వం వస్తే రద్దు చేస్తామని వైసిపి ప్రభుత్వం అదానితో ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని ప్రచారం చేసిన టిడిపి నాయకత్వం అధికారం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం అదాని ఒప్పందం కోసం 1750 కోట్ల రూపాయలు లంచం తీసుకుని ఒప్పందం అమలు చేసిందని అమెరికాలో కేసు నమోదైన వాటిని రద్దు చేయకుండా, జైలుకు పంపకుండా మౌనంగా ఉండడమే కాకుండా ఈ ప్రభుత్వము స్మార్ట్ మీటర్లను రైతులకే కాకుండా కమర్షియల్ షాపులకు, ప్రజల నివాసాలకు అమలు చేయడానికి పూనుకోవడం వలన మీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోయి అదానికి ఎంతకు అమ్ముడుపోయిందని ప్రజలు మాట్లాడుకుంటున్నారని తెలిపారు, ఇప్పటికైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని నమ్మి ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అదాని ఒప్పందాన్ని రద్దుచేసి ప్రజలకు తక్కువ ధరతో నాణ్యమైన కరెంటు ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు లేని పక్షాన ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు తిప్పన్న, కృష్ణ, సుధాకర్, మాసూమ్, సంగోసు వెంకటేశ్వర్లు, వీరేష్, ప్రసాద్,ఇమ్మానేలు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# నగరంలో ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత పనులు

– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగర వ్యాప్తంగా ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రూ.1.06 కోట్లతో 150కి పైగా ప్రత్యేక సిబ్బందితో 52 వార్డుల్లో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే పాతబస్తీలో పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, త్వరితగతిన పూడికతీత పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు...ఎన్నెన్నో వినతులు.

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : "పట్టణ పౌర సంక్షేమ సంఘం" సభ్యులు పుల్లారెడ్డి, రంగస్వామి, శ్రీరాములు, తదితరులు నగరంలోని రేడియో స్టేషన్ సమీపం లోని శాంతినగర్ నందు మురుగు కాల్వలు సరిగా లేక, మురుగునీరు, వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు, రోడ్ల పైన నిల్వ ఉండి ప్రజలు నడవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది, వీటిపై చర్య తీసుకోవాలని కోరుకుంటూ అర్జీ సమర్పించారు. ఏఐటీయుసి అధ్యక్షుడు ఏ ఈశ్వర్, కార్యదర్శి ఎస్ మునప్ప, సభ్యులు చంద్రశేఖర్, కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించాలని, ప్రభుత్వ శాఖల్లో తాత్కాలిక ప్రతిపాదనపై పనిచేస్తున్న కార్మికులకు ఒకటవ తారీఖు న వేతనాలు చెల్లించేలా చూడాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఎమ్మిగనూరు మండలం సిరిమాను దొడ్డి గ్రామ నివాస గిడ్డయ్య, నాకు వ్యవసాయమే జీవనాధారం.నా ఎడమ కాలికి ఇన్ఫెక్షన్ వచ్చి కాలు మొత్తం తీసివేశారు. నేను చాలా ఇబ్బంది పడుతున్నాను కావున నాయందు దయ ఉంచి ఆర్టిఫిషియల్ కాలు ను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి

-లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..అలాగే గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలు సక్రమంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 26, కర్నూలు ఆర్డీఓ వద్ద 25, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, అటవీశాఖ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మత్స్య శాఖ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు

– ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 8 అర్జీలు



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను అడిగి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన అర్జీల్లో కొన్ని :

1. 40వ వార్డు సుబ్బారావు కాలనీ నందు డ్రైనేజీ కాలువ లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పి.క్రిష్ణ, ఖాజా, అమీర్ బాష తదితరులు విన్నవించారు.

2. తమ అర్హతలు పరిశీలించి టిడ్కో నందు ఇళ్లు కేటాయించాలని అర్జీదారులు బి.రాజేశ్వరి, యస్.లక్ష్మీకాంతమ్మ, బి.యశోద, తదితరులు కోరారు.

# ఉల్చాల గ్రామ తాగునీటి సమస్య పరిష్కరించండి

-డివైఎఫ్ఐ నేతల విన్నపం



మన గళం,కర్నూలు రూరల్ : కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో జరిగిన ప్రజా పరిష్కార వేదికలో డివైఎఫ్ఐ నాయకులు హరికిషన్ రెడ్డి%ఓ%అంజి విశ్వనాయుడు తో కలిసి కలెక్టర్ గాకి వినతిపత్రం అందజేశారు. రాఘవేంద్ర మాట్లాడుతూ ఉల్చాల గ్రామం పదివేల జనాభా కలిగిన గ్రామం అని అన్నారు. కర్నూలు జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉందని అన్నారు. ఉల్చాల గ్రామ ప్రజలు మంచినీళ్లు లేక వారం రోజులు 10 రోజులకు ఒకసారి మంచినీళ్లు తాగుతున్న పరిస్థితి ఉందని అన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్తే ఆ గ్రామానికి మంచినీళ్లు రావడం కోసం పైపులైన్ లేదని మీ గ్రామం నుండి వెల్దుర్తి గ్రామానికి తీసుకు వెళ్ళున్న మంచినీటిని మీ గ్రామం కోసం రోజు మరిచి రోజు ఉపయోగించుకుంటున్నారని, ఆ కారణం చేత నీళ్లు అందించలేక పోతున్నామని తెలియజేస్తున్నారని అన్నారు.

ఉల్చాల గ్రామం పక్కన ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బావపురం నుండి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న వెల్దుర్తికి నీళ్లు అందిస్తున్న అధికారులు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉల్చాల గ్రామానికి ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే పదివేల జనాభా కలిగిన ఉల్చాల గ్రామానికి ప్రత్యేక పైప్లైన్ వేయాలని,తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మంచినీళ్ల స్టోరేజ్ కోసం ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంకులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. కలెక్టర్ గారు వెంటనే స్పందించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను పిలిపించి మాట్లాడారు. అధికారులు గ్రామానికి చేరుకుని సమస్యను పరిశీలించారు. అనంతరం డివైఎఫ్ఐ నాయకులు తో మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డిఈ అమల ఏఈ రంగస్వామి వారితో పాటు గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి ఇంజనీరింగ్ అసిస్టెంట్ మద్దిలేటి గ్రామ వాటర్ లైన్మెన్లు బజారి ఎలిసా ఉన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

- కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 111 ఫిర్యాదులు.



మన గళం,కర్నూలు క్రైం : కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 111 ఫిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని :

1) చెత్తబండి ఇప్పిస్తానని చెప్పి రూ. 3 లక్షల 30 వేలు తీసుకొని ధనుంజయ్, జానకీ రాముడులు మోసం చేశారని క్రిష్ణ గిరి మండలం, ఆలం కొండ గ్రామం కు చెందిన బంగారి ఫిర్యాదు చేశారు.

2) రూ. 2 లక్షల విలువ గల కంది పంటను నాశనం చేసి మా కుటుంబాన్ని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, లొద్ది పల్లె గ్రామానికి చెందిన మాల మాధమ్మ ఫిర్యాదు చేశారు.

3) 10 ఎకరాల ఆస్తి ని ఇద్దరు కొడుకులు పంచుకున్నారని , ఇచ్చిన పెన్సన్ డబ్బులు కూడా తీసుకుంటున్నారని నాకు జీవనాధారం కల్పించాలని ఆస్పరి మండలం, కైరుప్పల గ్రామానికి చెందిన అంగడిశివమ్మ ఫిర్యాదు చేశారు.

4) కర్నూలు, సంతోషనగర్ దగ్గర ఉన్న విజయనగర్ కాలనీలో మార్ట్ గేజ్ చేసిన ఒక ప్రాపర్టీని అమ్ముతామని చెప్పి కొందరు బ్రోకర్లు అడ్వాన్స్ గా డబ్బులు తీసుకొని చాలా మందికి మోసం చేస్తున్నారని కర్నూలు , బాలజీనగర్ కు చెందిన రహిమాన్ ఫిర్యాదు చేశారు.

5) నేను ఇన్ స్టా గ్రాంలో స్టాక్ మార్కెట్ గురించి ఒక ప్రకటన చూశాను. వాట్సాప్ గ్రూప్ లో లింకు ఇచ్చారు. ఇద్దరు వ్యక్తులు నాతో చాట్ చేసి ఒక యాప్ ఇచ్చి అకౌంట్ నంబర్ ఇచ్చి పెట్టిన పెట్టుబడికి లాభాలు చూపిస్తూ ఆ డబ్బులు ఇవ్వాలంటే ఇన్ కమ్ ట్యాక్స్ శాఖ ధృవీకరించడానికి పంపాలని చెప్పి మొత్తంగా రూ. 5 లక్షలు సైబర్ మోసానికి గురి చేశారని కర్నూలుకు చెందిన సునీత ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సీఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం పాల్గొన్నారు.

# ఓర్వకల్లు ఐటిసి,జి పి కంపెనీ వద్ద పొగాకు రైతులను కలిసిన వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి

- పొగాకు రైతులకు అండగా వైకాపా



మన గళం,ఓర్వకల్లు : సోమవారం ఓర్వకల్లు మండలంలోని బీ ఓర్వకల్లు లో ఉన్న ఐటీసీ ,జీ పి కంపెనీ గోడౌన్ ను సందర్శించి రైతుల సమస్యలు వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలుసుకున్నారు. ఓర్వకల్లు పొగాకు జి పి కంపెనీ వద్ద రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఆయన ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతుల వద్ద పొగాకును కొనుగోలు చేస్తామని అగ్రిమెంట్ చేసుకొని,ఇప్పుడేమో కొనుగోలు చెయ్యడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకును క్వింటా 15 వేలకు కొంటామని ముందుగానే రైతుల నుండి అగ్రిమెంట్ చేసుకొని, ఇప్పుడు 7 వేలకు తీసుకుంటామని పొగాకు కొనుగోలు దారులు చెప్పడం పై వారు ఆందోళన తెలిపారు. గతంలో మంచి ధర పలికిన పొగాకు ,ఇప్పుడు ధర లేక పోవడంతో విల,విలలాడిపోతున్నట్లు రైతన్నలు నేత కాటసానికి చెప్పారు. పొగాకు మద్దత్తు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల పొగాకును కొనుగోలు చేసేదాకా రైతులకు అండగా ఉంటామని, లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల వైయస్సార్సీపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# షర్మిలమ్మ కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

-సిటీ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష




మన గళం,,కర్నూలు పాతబస్తీ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ

ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో షర్మిలమ్మ గారి పర్యటనలలో భాగంగా కర్నూలు జిల్లాలో ఈనెల 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిలమ్మ కార్యకర్తల సమావేశమునకు విచ్చేయనున్న నేపథ్యంలో ఈ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని జిలాని భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు , కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు ఎండ్లురి లాజరస్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (04.05.2025) శ్రీ భద్రకాళి నృత్య కళాక్షేత్రం, వరంగల్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివపాదమంజీరనాదం, నాగేంద్రహారాయ, మహిషాసురమర్ధిని, శివ తాండవం, శంభో శివ శంభో, పార్వతీకల్యాణం తదితర గీతాలకు సామల సదాశివుడు, శ్రీవర్షిణి, కీర్తిక, మహిత, వైష్ణవి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ 5?? పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# 'నమస్తే'తో వ్యర్థ పికర్స్‌కు గుర్తింపు

- నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి






మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజేడ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) పథకం వ్యర్థాలను ఏరుకునే పికర్స్‌లకు గుర్తింపును ఇచ్చి, ప్రభుత్వాల పథకాల సద్వినియోగానికి ఎంతగానో దోహదపడుతుందని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో 'నమస్తే' కార్యక్రమ ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య అధికారి మాట్లాడుతూ.. వ్యర్థాలను సేకరించే వ్యక్తులు (వేస్ట్ పికర్స్), పారిశుద్ధ్య కార్మికులను (సఫాయి కర్మచారి) అధికారికంగా గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నమస్తే పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాయన్నారు. వ్యర్థాలను సేకరించే వ్యక్తులకు సురక్షితమైన, గౌరవప్రదమైన, స్థిరమైన జీవనోపాధిని అందించడం జరుగుతుందని, ఇందుకోసం గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ చేయించడం వంటివి చేపట్టాల్సి ఉంటుందన్నారు. నమస్తే వెబ్సైట్లో ప్రొఫైల్ పెట్టాక వారికి అధికార గుర్తింపు వస్తుందన్నారు. తద్వారా వారికి భద్రత, భరోసా కల్పించడంతో పాటు వారి సామర్థ్యాన్ని పెంపొందించడానికి వృత్తి నైపుణ్యం మెరుగుదలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లు, ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం పొందవచ్చని, వ్యర్థాలను సేకరించే వాహనాల కొనుగోలుకు రూ.5 లక్షల వరకు రాయితీతో కూడిన రుణాలు పొందవచ్చన్నారు. కాబట్టి వ్యర్థాలను సేకరించేవారు ప్రభుత్వాల నుండి ప్రయోజనాలు పొందేందుకు నమస్తే పథకంలో నమోదు కావాలని కోరారు. దీని కోసం స్థానిక శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేదా నమస్తే కార్యక్రమం ఆర్ఓ 9492469964 నెంబర్‌కు కాల్ చేయవచ్చని ప్రజారోగ్య అధికారి సూచించారు.అనంతరం క్యాంపులో పాల్గొన్న దాదాపు 100 మంది వెస్ట్ పికర్స్ తమ ప్రొఫైల్ నమోదు చేసుకుని, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా కొరకు దరఖాస్తు చేసుకున్నారు. అంతకన్నాముందు పికర్స్‌కు నమస్తే కార్యక్రమంపై నమస్తే కార్యక్రమ (స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్) స్టేట్ కోఆర్డినేటర్ అనిల్, ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టిబాబులు అవగాహన కల్పించారు.

# పల్లకీ ఉత్సవం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (04.05.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# రిథమ్ డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభం



మన గళం,కర్నూలు ప్రకాష్ నగర్ : నగరంలోని ప్రకాష్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రితం డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియోను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ కన్నా, వీరేంద్ర, స్టూడియో నిర్వాహకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో రితం డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఇలాంటి సంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే అవకాశం ఉందని వివరించారు .డ్యాన్స్ మరియు ఫిట్నెస్ లలో సాధన చేయడం వల్ల శరీరానికి తగిన వ్యాయామం లభించడంతో పాటు ఐక్యా పెరుగుతుందని వివరించారు .సంస్థ నిర్వాహకులకు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# కోడుమూరు మండలంలోని అనుగొండ మరియు ఎర్రదొడ్డి ,చిల్లబండ గ్రామాలలో పొగాకు రైతులను కలిసిన ఎంఏఓ





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని ఈరోజు కోడుమూరు మండలంలోని అనుగొండ మరియు ఎర్రదొడ్డి ,చిల్లబండ గ్రామాలలో పొగాకు రైతులతో మాట్లాడి వారి దగ్గర ఉన్నటువంటి పొగాకు ఏ రకం వెరైటీ మరియు కంపెనీ అగ్రిమెంట్ ఉన్నదా లేదా అనే రైతులతో మాట్లాడడం జరిగినది జిల్లా అధికారుల నుంచి వచ్చినటువంటి సూచనల మేరకు పొగాకు అమ్ముకోకుండా మిగిలిపోయిన రైతుల జాబితాను తయారుచేసి పై అధికారులకు పంపించడం జరుగుతుంది. పై మూడు గ్రామాలలో దాదాపు 50 మంది రైతుల దాకా దాదాపు 700 క్వింటాల పొగాకు రైతుల దగ్గరే మిగిలి ఉన్నది. వారిలో ఎక్కువ మందికి అగ్రిమెంట్ లేకపోవడంతో ఐటీసీ కంపెనీ వారు తీసుకోలేదని వారు తెలిపారు. కొంతమందికి ఉన్నప్పటికీ గ్రేడ్ సరిగ్గా లేదని ఐ టి సి కంపెనీ వారు తీసుకు లేదని రైతులు తెలియజేశారు

అయితే ప్రభుత్వ సూచన మేరకు అందరి రైతుల దగ్గర ఉన్న పొగాకు కొనుగోలు చేయుటకు జిల్లా అధికారులు సూచనలు ఇవ్వడం జరిగినది ఇందులో భాగంగానే ఆ రైతుల జాబితాను తయారుచేసి అధికారులకు ఇవ్వబడును అని కోడూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రవిప్రకాష్ తెలియజేశారు రైతులకు కూడా ప్రభుత్వం వారు పొగాకు కొంటారని తెలపడం అయినది మన మండలంలో పొగాకు అగ్రిమెంటు ఉన్న రైతులది అందరిదీ కూడా కొనుగోలు చేయబడునని వారు తెలియజేశారు

# 11 మంది రైతులకు 32.71 ఎకరాల డి నోటిపై పత్రాల పంపిణీ

- దీర్ఘకాల అపరిష్కృత భూ సమస్యలకు పరిష్కారం
- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 11 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిఫై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూసమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి నిషేధిత జాబితా నుండి 11 మంది రైతులకు 32.71 ఎకరాల విస్తీర్ణం గల డి నోటిఫై పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22 ఏ1 భూములు గత ఐదారు సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్ లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వెబ్ ల్యాండ్ పోర్టల్ లో అప్డేట్ చేయడంతో పాటు డీనోటిఫై పత్రాలు ఇచ్చిన నిషేధిత భూముల నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. దీర్ఘకాలిక భూ సమస్య బాధితులైన 11 మందికి కలెక్టర్ డి నోటిఫై పత్రాలను అందజేశారు. అందులో సిరివెళ్ల మండలం, సిరివెళ్ల గ్రామ నివాసి నాయక్ నజీర్, త.పే.నబీ సాహెబ్, సర్వే నంబరు.143 లో 4.27 ఎకరాలు, సిరివెళ్ల మండలం, బోయలకుంట గ్రామ నివాసి కంచర్ల వీరారెడ్డి, సర్వే నంబరు.506 లో 1.48 ఎకరాలు, నంద్యాల అర్బన్ మండలం, మూలసాగరం గ్రామ నివాసి ఎన్.రవికాంత్ రెడ్డి, సర్వే నంబరు.684-బి1ఎలో 0.25 ఎకరాలు, సర్వే నంబరు.687-2ఎలో 0.22 ఎకరాలు, రుద్రవరం మండలం, ఎర్రగుడిదిన్నె గ్రామ నివాసి ఆలమూరు పెద్దకేశవులు, ఆలమూరు చిన్నకేశవులు త.పే..చెన్నయ్య, సర్వే నంబరు.489-3లో 2 ఎకరాలు, సర్వే నంబరు.489-4లో 0.21 ఎకరాలు, నంద్యాల రూరల్, చాపిరేవుల గ్రామ నివాసి ఎర్రబోలు బ్రహ్మేశ్వర రెడ్డి, సర్వే నంబరు.183/1ఎలో 0.67 ఎకరాలు, ఆళ్లగడ్డ మండలం, పి.చింతకుంట్ల గ్రామ నివాసి ఈడిగ పెద్ద నరసింహుడు, త.పే..ఈ.చిన్న నరసింహుడు, సర్వే నంబరు.501/ఎలో 2.44 ఎకరాలు, కొలిమిగుండ్ల మండలం, తొల్లమడుగు భానుముక్కల గ్రామ నివాసి మొలకల గోపాల్ రెడ్డి, మొలకల లక్ష్మీదేవి, సర్వే నంబరు.619/1 లో 2.11 ఎకరాలు, బనగానపల్లె మండలం, కృష్ణగిరి గ్రామ నివాసి చింతమాను మద్దిలేటి, సర్వే నంబరు.163లో 1.51 ఎకరాలు, బనగానపల్లె మండలం, కృష్ణగిరి గ్రామ నివాసి ఈడిగ సుబ్బమ్మ, సర్వే నంబరు.17లో 6.50 ఎకరాలు, బనగానపల్లె మండలం, బనగానపల్లె గ్రామ నివాసి కె.గుర్రెడ్డి,త.పే.లేట్ గురెడ్డి, నాగ పినాకిని రెడ్డి, త,పే.లేట్ నాగేశ్వర రెడ్డి, సర్వే నంబరు.153-1ఎలో 2.50 ఎకరాలు, మిడ్తూరు మండలం, రోళ్లపాడు గ్రామ నివాసి బిడుగు త.పే..మున్నయ్య, సర్వే నంబరు.618/1లో 8.55 ఎకరాలకు డి నోటిఫై ఉత్తర్వుల పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని, భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు కృత్ఞతలు తెలిపారు.

# బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శిల జాబితాను సిద్ధం చేయండి

- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక నివేదికలు ఇవ్వండి
- ఇళ్ల నిర్మాణాలకు పొసెషన్ సర్టిఫికెట్లు జారీ చేయండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : పి4 సర్వే ద్వారా గుర్తించిన బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శికులను అన్వేషించి మండలాల వారీగా జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభివృద్ధి అంశాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు పి4 (ప్రజా-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) సర్వే ద్వారా మండలాల వారీగా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని చేయూత నిచ్చేందుకు మార్గదర్శికులను గుర్తించాలన్నారు. ఇప్పటివరకు 458 మంది మార్గదర్శకులను మాత్రమే గుర్తించారని, మండలాల వారీగా సంపన్న కుటుంబాల మార్గదర్శకులను గుర్తించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై నియోజకవర్గాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు తమ పరిధిలోని లక్ష్యాల సాధనపై సంబంధిత మండల స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించుకొని నిర్దేశిత ప్రగతి సాధించేలా కృషి చేయాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో గత ఏడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరం 19 శాతం అదనపు రుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక నివేదికలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 26,139 మంది ఇళ్లు లేని నిరుపేదలు ఉన్నారని ఇప్పటివరకు 12,651 ఇళ్లకు మాత్రమే పొసెషన్ సర్టిఫికెట్లు మంజూరు చేశామని... మండలాల వారీగా సంబంధిత లబ్ధిదారుల డేటాను తీసుకొని పొసెషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో చాలా వెనుకబడి ఉన్నామని ఆర్డీఓలు, తహశీల్దార్లు బాధ్యతగా తీసుకొని గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలి




మనగళం, నంద్యాల :నంద్యాల జిల్లా జనరల్ ఆస్పత్రిలో సమస్యలు విలవితాండవం చేస్తున్నాయని, ముఖ్యంగా సిటీ స్కాన్ గత పది రోజులుగా పనిచేయకపోయినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని, దీనివల్ల ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆస్పత్రి గోడకు అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా. నరసింహులు, కె. మహమ్మద్ గౌస్, పి. వెంకట లింగం, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, జైలాన్,లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ పేరుకే నంద్యాల జిల్లా ఆసుపత్రి అన్ని సమస్యలే ఉన్నాయని, నంద్యాల జిల్లా ఐదు సంవత్సరాలు దాటిన నంద్యాల జిల్లా ఆస్పత్రి సమస్యలు మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని,ముఖ్యంగా సిటీ స్కాన్ పరికరాలను వెంటనే తెప్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనిఇక్కడకి వచ్చేది పేద ప్రజలేఅని ఇక్కడ కాకుండా బయటికి వెళ్లాలంటే 10వేలు పెట్టాల్సి వస్తుందని ఖర్చు పెట్టుకునే పరిస్థితి లేదని అన్నారు. ఎమ్,ఆర్,ఐ,సిటీ స్కాన్లలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులకు కాకుండా,బయట నుంచి వచ్చే రోగులతో వేల రూపాయలు తీసుకొని ఎవరికి తెలియకుండా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయని వెంటనే అడ్డుకట్ట వేయాలని, రోజుకు 1000 కి పైగా పెరుగుతున్న రోగులను దృష్టిలో పెట్టుకుని ఓపి సెంటర్లను పెంచాలని,నంద్యాలలో వెంటిలేటర్ తో కూడిన 108 అంబులెన్స్ సర్వీస్ ని ఉండేలాగా చూడాలని,ప్రజల అవసరాలను తీర్చుకునేందుకు వాడుకోవడానికి నీటి వసతిని కల్పించాలని, రేడియాలజీ కి సంబంధించిన ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని , జనరిక్ మందుల షాపును ఆసుపత్రి ఆవరణలోనే ఏర్పాటు చేయాలని, అల్ట్రా సౌండ్ డాక్టర్ ని వెంటనే నియమించాలని, ఖాళీగా ఉన్న 36 మంది అటెండర్ పోస్టులను, ఆస్పత్రిలో 31 పరిమితమై ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టుల ను భర్తీ చేయాలని ఆసుపత్రికి తగిన రీతిలో పారిశుధ్య సిబ్బందిని నియమించాలి. స్ట్రెచర్, వీల్ చైర్ల కొరత లేకుండా చూడాలి.ప్రతి రూమ్ లో రోగులకు ఇబ్బందులు లేకుండా ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని, ఇన్ని రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నంద్యాల శాసనసభ్యులు, మరియు మైనార్టీ శాఖ, న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్. ఎమ్. డి. ఫరూక్ గారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పై 10 నెలల కాలంలో ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని,పట్టించుకోలేదని, ఇప్పటికైనా దృష్టి సారించి ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసం కృషి చేయాలని జిల్లా జనరల్ ఆస్పత్రి పర్యటన చేసి సమస్యలను పరిష్కారం చేయడం కోసం కృషి చేయాలని, ఆస్పత్రి అభివృద్ధికై పాటుపడాలని అన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చెయ్యకపోతే సిపిఎం పార్టీ తరపున ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆస్తి తగాదాలతో మేనత్తపై హత్యాయత్నం

### తీవ్రగాయాలు ..... పరిస్థితి విషమం



మనగళం, నంద్యాల : ఆస్థి తగాదాలతో సొంత మేనత్తపై కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశాడో యువకుడు. వివరాల్లోకి వెళితే నంద్యాలలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు చెందిన రహీమున్నీసా జీవనోపాది కొరకు దాదాపు 20 ఏళ్ళు దుబాయ్ దేశంలో ఉంటూ, తాను సంపాదించిన డబ్బుతో బైపాస్ రోడ్డులో రెండు ఇళ్లను, నూనెపల్లె ప్రాంతంలో స్థలం కొనుగోలు చేసి రెండు రేకుల షెడ్లను నిర్మించుకుంది. అయితే ఆమె దుబాయిలో ఉన్నప్పుడు బైపాస్ రోడ్డులోని ఒక ఇంటిని తన సొంత సోదరుడికి బాడుగ లేకుండా ఇచ్చివెళ్లింది. ఆమె దుబాయ్ నుండి వచ్చాక ఇంటిని ఖాళీ చేయాలని కోరగా సోదరుడు, అతని కుమారుడైన అబ్దుల్ రహిమాన్ లు ఆమెతో గొడవ పడ్డారు. పంచాయతీ మొదట పోలీస్ స్టేషన్, తర్వాత కోర్టుకు వెళ్ళింది. కోర్టు తీర్పు రహీమున్నీసాకు అనుకూలంగా రావడంతో అప్పటినుండి వివాదం మరింత ముదిరింది. ఈ విషయంలో ఇరువర్గాలు చాలాసార్లు గొడవపడ్డారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం అబ్దుల్ రహిమాన్ నూనెపల్లెలోని రహీమున్నీసా రేకుల షెడ్లలోని విద్యుత్ మీటర్ ను తొలగించి తీసుకెళ్లాడు. షెడ్లలో బాడుగకు ఉన్నవారితో కలిసి రహీమున్నీసా సోమవారం 3 టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. స్టేషన్ నుండి తిరిగి వస్తుండగా రైల్వే స్టేషన్ సమీపంలోని నాగులకట్ట వద్ద రహీమున్నీసా పై అబ్దుల్ రహిమాన్ కొబ్బరికాయలు నరికే కత్తితో విచక్షణా రహితంగా దాడికి తెగబడ్డాడు. దాడిలో ఆమె తలకు, చేతిపై, చేతివేళ్లపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు

## రెవెన్యూ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి

**-రీఓపెన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి**
**-పిజిఆర్ఎస్ కు 207 దరఖాస్తులు**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి అత్యధికంగా ఉన్నాయని వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించేందుకు ఆర్డీవోలు, తహాశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన వినతులలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదుల అత్యధికంగా ఉన్నాయని వీటన్నిటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు, తహాశీల్దార్లను ఆదేశించారు. అర్జీదారుల ఫిర్యాదులను సరిగ్గా రెడ్రస్ చేయని కారణంగా 77 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో 25 రెవెన్యూ, 11 సర్వేకు శాఖకు సంబంధించినవి ఉన్నాయని ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ తీసుకొని క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి నాలుగు సచివాలయాలు ఇంతవరకు అభిప్రాయ సేకరణ ప్రారంభించకపోవడానికి గల కారణాలు ఏంటని కలెక్టర్ డిఎల్డిఓ, డిప్యూటీ సీఈఓ ను ప్రశ్నిస్తూ అభిప్రాయ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా పెండింగ్ లో ఉన్న 102 మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా, సిటిజన్ ఈ-కేవైసీ 1.20 లక్షలు, 996 మంది వర్క్ ఫ్రం హోం డేటా, చిల్డ్రన్ విథౌట్ ఆధార్ 5554, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 72 వేలు పెండింగ్ లో ఉన్నాయని వీటన్నిటిని త్వరితగతిన సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు :

1) నంద్యాల మండలం నూనెపల్లె కాపురస్తూరాలు తన భర్త ఆక్సిడెంట్ లో మరణించి 2 సంవత్సరాలు అవుతోందని ఇంతవరకు వితంతువు పెన్షన్ మంజూరు కాలేదని తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

2) ఆత్మకూరు మండలం నల్లకాలువ గ్రామానికి చెందిన రాజేంద్ర ప్రసాద్ తనకు గ్రామ పొలిమేర సర్వే నంబర్ 67/1%ూ%3 లో 4 ఎకరాల భూమి ఉందనీ.. సంబంధిత పొలం వక్ఫ్ బోర్డుకు చెందిందని చెబుతున్న నేపథ్యంలో నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో దాదాపు 207 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలి

**- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

మనగళం, నంద్యాల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు ఇచ్చిన ఫిర్యాదులు పునరావృతం కాకుండా వారికి చట్టపరంగా న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంనకు వచ్చి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.




## వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తగా ఉండాలి



మన గళం,నంద్యాల టౌన్ : వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ సత్య శ్రీనివాసులు ఆర్ఐ మాధవి రెడ్డి అన్నారు.సోమవారం నంద్యాల నగరంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సత్య శ్రీనివాసులు రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు.రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దేవందేర్ రెడ్డి, గంగధర్ రెడ్డి , పి.వెంకటేశ్వర్లు అనుముల శ్రీనివాసులు ,ఎలిజబెత్ రాణీ రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భూపాల్,రమేష్ ,బాలకృష్ణ శివ ,చిన్నబుజ్జి , అభిమన్యు , జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కరించండి

**- మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతిపత్రం**

మనగళం, నంద్యాల :గత ఎనిమిది రోజులుగా నంద్యాల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందర రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఫరూక్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి గ్రామీణ ప్రాంతాలలోని ఉపకేంద్రాలలో బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని గ్రామీణ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో ప్రజారోగ్య వ్యవస్థలను బలపరుస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విస్మరించిందని ఆరు సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లేదని, జీతాల విషయంలో తీవ్ర నిరాశ వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఎదురైందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తున్న తరుణంలో మా సమస్యను కూడా పరిష్కరిస్తారని ఉద్దేశంతో మంత్రి ఫరూక్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యకలాపాల రిత్య ప్రభుత్వ ఆసుపత్రి వైపు వెళుతుండగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల రిలే నిరాహార దీక్షను చూడడం జరిగిందని, వెంటనే తమ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవలసిందిగా కోరగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తనను కలిసి సమస్యను తెలిపారన్నారు. స్పందించిన మంత్రి ఫరూక్ సమస్యలను పై అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేశారు.




## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

మన గళం కోడుమూరు: విద్యాహక్కు చట్టం నిర్దేశించిన విధముగా, ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలలో, 2025-2026 విద్యా సంవత్సరానికి, 1వ తరగతి ఉచిత ప్రవేశాలకు సంబంధించి ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయిన విషయము తెలిసిందే. అయితే జిల్లాలో ఆశించిన విధముగా విద్యార్థుల రిజిస్ట్రేషన్ జరుగలేదు. కోడుమూరు మండలంలో చాలా తక్కువ మంది విద్యార్థులు మాత్రమే అప్లై చేసియున్నారు ఈ విషయమై %=ఞు% అడ్మిషన్ల విషయములో మరింత విస్తృత ప్రచారము కల్పించి, రిజిస్ట్రేషన్లలో ప్రజలకు వీలు అయినంత ఎక్కువ మంది, మన కోడుమూరు మండలంలో రిజిస్ట్రేషన్ అయ్యేట్లు చూడాల్సినదిగా కోరడమైనది.



## భక్తులతో నిండిపోయిన శ్రీశైలం

మనగళం శ్రీశైలం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఆదివారం రోజు భక్తుల రద్దీ పెరిగింది. భక్తులు వేకువ జామున పాతాళగంగ పుణ్యస్నానాలు ఆచరించి దర్శనం కోసంవేచి ఉన్నారు. దర్శనం కంపార్ట్మెంట్లో భక్తులు ఎక్కువ ఉండడంతో దేవస్థానం వారు మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం అందజేయడమే తమ ఉద్దేశమని ఈవో ఎం శ్రీనివాసరావు అన్నారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఈ-శ్రమ్ కార్డులపై...అవగాహనా సదస్సు

మన గళం,కర్నూలు లీగల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్నూలు జి. కబర్ధి సూచనల మేరకు, బి. లీలా వెంకట శేషాద్రి,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ గారు సోమవారం న్యాయ సేవా సదన్ నందు ఆశ వర్కర్స్ కు ఈ శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ శ్రామ్ కార్డులు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ శ్రామ్ కార్డుల వల్ల లభించే ఉపయోగాలను మీకు తెలిసిన కార్మికులకు తెలియజేసి వారు ఈ శ్రామ్ కార్డులు పొందేలా కృషి చేయాలని కోరారు.జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ శాంతి కళ గారు మాట్లాడుతూ తమ డిపార్ట్మెంట్ లోని అందరు ఆశ వర్కర్స్ ఈ శ్రామ్ కార్డ్స్ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గారు ఆశ వర్కర్స్ కు ఈ శ్రామ్ కార్డులు ఈ శ్రామ్ పోర్టర్ లో ఎలా నమోదు చేయాలో వివరించారు. ఈ కార్డులు పొందిన వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. మరియు ప్రతి ఒక్క కార్మికునికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద




మరణ బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో హెల్త్ డిపార్ట్మెంట్ లీగల్ ఆఫీసర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# దాడి హేయమైన చర్య

మన గళం,కర్నూలు రాజవిహార్ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ముజఫర్ నగర్ పట్టణంలో అఖిల భారత రైతు నేత రాకేష్ పై మితవాద మూకలు దాడి చేయడం చాలా హేయమైన సిగ్గు సిగ్గుచేటైన చర్య అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం తీవ్రంగా ఖండించారు దేశవ్యాప్తంగా నిరంతరము రైతుల సమస్యల పరిష్కారానికి పోరాడే మహా వ్యక్తి రైతుల కోసం పోరాడుతుంటే మితవాద శక్తులు హిందూ శక్తులు సహించలేకపోతున్నాయి దేశానికి అన్నం పెట్టే రైతు కొరకు పోరాడాల్సినది పోయి లేదా వారి ఉద్యమాలకు సంఘీభావం తెలియ చేయాల్సింది పోయి ఉద్యమ నేతలపై దాడి చేయడానికి పూనుకున్నారు మన దేశంలో రైతులు సుఖంగా లేరు ఏ రైతు కూడా సంతోషంగా లేరు రైతులు వ్యవసాయం చేసి అప్పుల పాలవుతున్నారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు రైతుల పండించిన పంటలకు ఏ పంట కూడా ప్రస్తుతం గిట్టుబాటు ధరలు లేవు. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులకు క్రమేన వ్యవసాయాన్ని మానేస్తున్నారు డాక్టర్ స్వామినాథన్ కమిషనర్ సిఫారసుల అమలు చేయాలని రైతుల పండించిన పంటలకు పార్లమెంటులో చట్టబద్ధ చేయాలని 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకి 10,000 పెన్షన్ ఇవ్వాలని అదేవిధంగా కార్పొరేట్ వ్యవసాయీకరణము కార్పొరేట్ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేస్తున్నారు ఈ ఉద్యమ నాయకుని పై దాడి చేయడం అంటే భారతదేశ రైతాంగం పై దాడి చేయడమే రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము గానీ లేదా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గానీ ఏమాత్రం చొరవ చూపడం లేదు ఇలాంటి పరిస్థితుల్లో రైతు నేతపై దాడి చేయడం చాలా సిగ్గుచేటని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు మరింత పెరిగిపోయాయి వ్యవసాయానికి పెట్టుబడులు పెరిగాయని, నేపథ్యంలో జరిగిన దాడిని యావత్తు రైతాంగం ఖండించాలని ఆయన తెలిపారు.

## అన్నదాతల కష్టాలను అడిగి, తెలుసుకున్న వైకాపా నేత కాటసాని రాంభూపాల్ రెడ్డి



మన గళం,కల్లూరు : సోమవారాం పాణ్యం నియోజకవర్గం పరిధిలోని : పాణ్యం మండలం, ఆలమూరు గ్రామంలోని వరి ధాన్యం రైతులు పడుతున్న కష్టాలను వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అడిగి, తెలుసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఖరీఫ్ ,రబి సీజన్లలో సాగుచేసిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయారని, అంతే కాకుండా సకాలంలో సాగునీరు కూడా అందలేదని రైతులు వాపోయారు. కళ్ళ ముందే యూరియా బస్తాలు వచ్చినా టీడీపీ నాయకుల ఇళ్లలో ఉంచుకొని, కృత్రిమ కొరత సృష్టించారని, చేసేది ఏమి లేక ఇతర నియోజకవర్గాలకు వెళ్లి బస్తా నాలుగు వందల రూపాయలు చొప్పున కొనుగోలు చేసినా కూడా ఏ మాత్రం లాభం లేకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక కల్లాల్లోనే ధాన్యం నిల్వ ఉంచుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైఎస్ఆర్సీపీ రైతులకు పూర్తిగా అండగా ఉంటుందని నేత కాటసాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మండల నాయకులు,రైతులు ,తదితరలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పాలాభిషేకం.



మనగలం సున్నిపెంట : శ్రీశైలం నియజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆసార్ సయ్యద్ ఇస్మాయిల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ షర్మిళ రెడ్డి గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ లక్ష్మి నరసింహ యాదవ్ గారి పిలుపుమేరకు రాహుల్ గాంధీ గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు!?? కులగణాంకాలను దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. ఈ దిశలో రాహుల్ గాంధీ గారు తీసుకున్న నిర్ణయం దేశంలోని బలహీన వర్గాలకు మరియు సామాజిక న్యాయం సాధించడంలో కీలకమైంది. ఈ కుల గణాంకాలు సమాజంలోని అన్ని వర్గాలకు అవసరమైన సబలీకరణ, సమానత్వం కైవసం చేసుకునే దిశగా ముందడుగు వేసే అవకాశం కలిగిస్తాయి. కాంగ్రెస్ పార్టీ ఈ కుల గణాంకాల ప్రక్రియని సమర్థంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తుంది. ఈ గొప్ప చర్య పట్ల రాహుల్ గాంధీ గారికి మా సత్కారం. శ్రీ రాహుల్ గాంధీ గారు ప్రతిపక్ష నాయకుడిగా పోరాటంతో కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి పెంచి, భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా దేశంలో సామాజిక ఆర్థిక రాజకీయ రుగ్మతుల నుంచి దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్ళటానికి శ్రీ రాహుల్ గాంధీ గారి పోరాట ఫలితమే. ఈ కార్యక్రమానికి శ్రీశైలం మండలం ప్రెసిడెంట్ గాలాది వెంకటయ్య, సెక్రటరీ ధనుంజయ ప్రసాద్ గారు, సుబ్బారాయుడు, భాషా, బి. తిమోతి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఆలయంలో హుండీ దొంగతనం




మనగలం శ్రీశైలం : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైల దేవస్థానంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి గర్భగుడి ముందుగల క్లాత్ హుండీని బ్లేడుతో కోసి 10,150 నగదును ఇద్దరు మైనర్ పిల్లలు హుండీ నీ దొంగతనం చేశారు.ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ విషయం పట్ల భక్తులు సెక్యూరిటీ లోపాలు ఎక్కువగా ఉన్నాయన్న విషయాన్ని వ్యక్తపరిచారు. సీసీ కెమెరా ఆధారంగా దేవస్థానం వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీశైలం సి.ఐ జి. ప్రసాదరావు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఒక మహిళ మరో వ్యక్తి ఇద్దరు కలిసి పిల్లలను ప్రోత్సహించి ఈ దొంగతనానికి ఒడిగట్టారు.అ నలుగురి పై సోమవారం నాడు కేసు నమోదు చేసి ఆత్మకూర్ కోర్టుకు హాజరు పరిచామని సీఐ పత్రికా సమావేశంలో తెలియజేశారు.

# 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ల స్థాపన

మన గళం,ఓర్వకల్లు : రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.సోమవారం ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడం అనే గొప్ప ఆలోచన దేశంలో ఎవరికి రాలేదని కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి వచ్చిందని దాన్ని కార్యరూపంలో పెడుతున్నామని మంత్రి తెలిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 గురించి ముఖ్యమంత్రి మాట్లాడినప్పుడు అందరు అపహస్యం చేశారని, ఆ విజన్ ఇప్పుడు హైదరాబాద్ ను చాలా అభివృద్ధి చేసిందని కావున విజన్ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు 60% మార్కులు వస్తేనే ఎక్కువ అనుకునేవాళ్లు ఇప్పుడు 99% మార్కులు వస్తున్నాయి కావున సరైన శిక్షణ, చదువు ఉంటేనే ఉద్యోగాలు వస్తాయన్నారు.కావున ఈ ప్రాంతంలోని యువత కు శిక్షణ కార్యక్రమాలు నేర్పించి స్థానికులకు ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఓర్వకల్లులో పైలట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని దానికి ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ త్వరగా మంచి సంపాదన ఉంటుందని కావున పైలట్ కోర్సులు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పార్కుకు అవసరమైన దూపాడు- బేతంచెర్ల రైల్వే స్లైడింగ్ కి అనుమతులు వస్తున్నాయని తెలిపారు. అనంతపురం- కర్నూలు ఇండస్ట్రియల్ జోన్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ హబ్ కోసం ఏర్పాటు చేస్తున్న నీటి సౌకర్యం పనులు 90% పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వం అని పరిశ్రమల స్థాపన కు 9 లక్షల కోట్ల రూపాయలు క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన మేరకు పరిశ్రమలు తీసుకుని వచ్చి 20 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాకుండా ఉండిన టిసిఎస్ ,ఆర్సిలర్ మిట్టల్ కంపెనీలు,14 వేల కోట్ల విలువైన సెమీ కండక్టర్ ప్రాజెక్ట్ లు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేష్ వల ఆంధ్రప్రదేశ్ కు ఇప్పుడు వస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన పరిశ్రమల ప్రోత్సాహంతో తెలంగాణలో పదివేల మహిళలతో ఇప్పుడు పనిచేస్తున్న ఆ కంపెనీ మన రాష్ట్రానికి కూడా వస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు... చిన్న తరహా పరిశ్రమల పార్కులు, స్టార్ట్ అప్ లు ఆ విధంగా ఎవరైతే ఎంఎస్ఎంఈ లుగా మారాలనుకుంటున్నారో వారందరికీ ఒక అవకాశం కల్పించేందుకు గాను 7 నియోజకవర్గాలలో భూమిని గుర్తించడం జరిగిందన్నారు.. ఈరోజు మొట్టమొదటిగా జిల్లాలో ఉన్నటువంటి 7 నియోజకవర్గాలకు గాను పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు... ఈ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ 69 ప్లాట్స్ తో ప్రారంభించుకుంటున్నామన్నారు.. రానున్న 5 సంవత్సరాల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.. ఓర్వకల్లు మండలం చాలా అభివృద్ధి చెందుతున్న మండలమని కలెక్టర్ తెలిపారు... ఓర్వకల్లు




ఎయిర్పోర్ట్ లో పైలట్ శిక్షణ కేంద్రాలను తీసుకొని వచ్చేందుకు మంత్రి వర్యులు కృషి చేస్తున్నారన్నారు... అదే విధంగా 15 ఎకరాలలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి 2 వేల కోట్ల రూపాయల తో ఇండస్ట్రియల్ నోడ్ ను అభివృద్ధి చేస్తున్నారన్నారు.. స్వయం సహాయక సంఘాలు జ్యూట్ బ్యాగ్స్, మ్యాట్స్ లాంటి తదితర వస్తువులు ఫారిన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు.. చిన్న స్థలం కేటాయించినట్లయితే ఇండస్ట్రియల్ షాప్ లాగా పెట్టుకుంటామని అక్కడున్న మహిళలు తనను కోరారన్నారు.. ఓర్వకల్లు స్వయం సహాయక సంఘాల గ్రూప్ సభ్యులు దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులు అందరూ చిన్న స్థాయిలో పొదుపు చేసి మొదలు పెట్టారన్నారు.. ఇప్పుడు మిమ్మల్ని అందరిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశాన్ని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు.. ఒక ఐదు స్వయం సహాయక సంఘాల సభ్యులకు కూడా డిపిఆర్ ను సిద్ధం చేశామన్నారు.. మొట్టమొదటి పార్క్ కేటాయింపు కూడా స్వయం సహాయక సంఘాల సభ్యులకే కేటాయిస్తామన్నారు... స్వయం సహాయక సంఘాల సభ్యుల నుండి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు.. 2014 సంవత్సరంలో మన ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఓర్వకల్లు మండలాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ఇండస్ట్రియల్ హబ్ గా చేశారన్నారు.. అదే విధంగా ఎయిర్పోర్ట్, డి ఆర్ డి ఓ, జయరాజ్ ఇస్పత్ స్టీల్ ప్లాంట్, సోలార్ పార్క్ లాంటి ఎన్నో పరిశ్రమలు తీసుకుని రావడం జరిగిందన్నారు... అదే విధంగా మరల ఇప్పుడు మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 300 ఎకరాలలో డ్రోన్ హబ్ ను కూడా కేటాయించడం జరిగిందన్నారు.. అంతే కాకుండా దేశంలో అతి తక్కువగా శాంక్షన్ అయ్యేటువంటి సెమీ కండక్టర్లను కూడా మన రాష్ట్రానికి కేటాయించడం అందులోనూ కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు మండలానికి కేటాయించడం గర్వించదగ్గ విషయం అన్నారు... ప్రతి ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు ఆర్ డి ఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం అరుణ కుమారి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సనాతన ధర్మం చిన్నప్పుడే నేర్పడం అవసరం

– విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్





విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా,శ్రీ అభయాంజనేయ స్వామి ప్రఖండలోని హరిశ్చంద్ర శరీన్ నగర్, శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో గత ఆరు రోజులుగా" విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం " ఆధ్వర్యంలో జరుగుతున్న " బాబాలికల వేసవి శిక్షణా శిబిరం " ముగింపు సభ సోమవారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథి గా విచ్చేసినన విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్ మాట్లాడుతూ.... మొక్కై వంగనిది మానై వంగదన్న నానుడిని అనుసరించి చిన్నప్పుడే సనాతన హైందవ ధర్మం లోని సంస్కృతి, సంప్రదాయం, దేశభక్తి, దైవభక్తి, సామాజిక సమరసత వంటి సుగుణాలను అలవాటు చేయడానికి చిన్నప్పుడే బీజం పడాలని, తద్వారా రేపు పిల్లలంతా పెద్దవారై, దేశం కోసం ధర్మం కోసం పనిచేసేలా వారిని సంఘటితం చేయడానికి ఇటువంటి బాలబాలికల వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని తెలియజేశారు.అంతకు ముందు ఉదయం 11:00 గం.లకు విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం పిల్లలు జైశ్రీరామ్...జై జై శ్రీరామ్ అంటూ శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయం ఇరువైపులా ఉన్న వీధులగుండా వారే తయారు చేసుకున్న చిన్న పల్లకీలో భగవాన్ "రామ్ లల్లా " చిన్న విగ్రహాన్ని ఊరేగించారు. 11:30 విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు గారి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన బాలబాలికల వేసవి శిక్షణా శిబిర సభలో మాట్లాడుతూ జిల్లా మాతృశక్తి కన్వీనర్ శ్రీమతి పావని అక్కయ్య గత 17 సం.లుగా ఇక్కడ ఉన్న పిల్లలకు ప్రతి ఆదివారం ఉ 9:30 గం లో నుండీ 11:00 గం.ల వరకు విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం పేరుతో పిల్లలకు హిందూ దేవీ,దేవతల శ్లోకాలు,నిత్య సాధన శ్లోకాలు,సుభాషితాలు,తెలుగు పద్యాలు, నీతి కథలు,దేశభక్తి గీతాల వంటివి నేర్పిస్తూ వీశేషంగా గత నెల 29/4/25 వతెదీ నుండి నిన్నటి 4/05/25 వరకు ప్రతి రోజు పిల్లకు శిక్షణను ఇచ్చి వారిచే ఈ రోజు ప్రదర్శన చేయించడం చాలా ఆనందం దాయకమని అన్నారు, శ్రీ విశ్వ హిందూ పరిషత్ (వెంకటరమణ కాలని పరిధి) వేంకటేశ్వర స్వామి ప్రఖంధ కార్యదర్శి కరణం సుధాకర్ మాట్లాడుతూ ఇంత మంది పిల్లలు చక్కగా శ్లోకాలు,పాటలు,పద్యాలు పాడుతుంటే తనకు తాన చిన్నతనం గుర్తుకు వస్తున్నదని, తాము 1 వ పట్టణ పోలీసుస్టేషన్ దగ్గర మెయిన్ బజార్ లో ఉన్న రామాలయం లో మాళిగి నారాయణా చార్యులు,మాళిగి వ్యాసరాజ్ గార్ల ఆధ్వర్యంలో బాల సంస్కార కేంద్రంలో శిక్షణ పొందామని, అప్పుడు నేర్చుకున్నవి ఇప్పటికీ మర్చిపోలేదని చిన్నప్పుడు నేర్చుకున్నందుకే తమకు అవన్నీ ఇంకా గుర్తున్నాయని చెప్పి తెలియజేశారు. అనంతరం పిల్లలందరికీ విచ్చేసిన అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి కన్వీనర్ శ్రీమతి మాలికి పావని నిర్వహించారు, ప్రసాద వితరణ తో కార్యక్రమం సమాప్తమైంది.ఈ కార్యక్రమంలో శ్రవణ్,సహస్ర,,60 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

# ఆనంద...మానందమాయే

- ఘనంగా పర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు
- 20 ఏళ్ల కిందట తాము విద్యా,బుద్ధులు నేర్పిన పూర్వ విద్యార్థుల గౌరవ,ప్రపత్తులను చూసి,ఆనంద బాష్పాలు రాల్చిన ఉపాధ్యాయులు
- గత మధురానుభూతులను..గుర్తుకు తెచ్చుకుని ఆనంద పరవశులైన స్నేహితులు






'మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : దాదాపుగా...రెండు నెలల..కష్టం...ఓ నలుగురు మిత్రులు..తమ పాత మిత్రులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, :ఒకరినొకరు కలవాలని, గత జ్ఞాపకాలను మళ్లీ గుర్తుకు తెచ్చుకుని, ఉల్లాసంగా గడపాలని..అలుపెరుగక శ్రమించారు. వారి శ్రమ ఫలితం...ఓ..అపూర్వ, అద్భుతమైన ఘట్టాన్ని..ఆవిష్కరించింది. కర్నూలు జిల్లా, కల్లూరు మండల పరిధిలోని పర్ల గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ హైస్కూల్ ఆవరణ...ఇందుకు వేదికైంది. 2004-05వ విద్యా సంవత్సరంలో ఆ పాఠశాలలో పదో తరగతి విద్యను అభ్యసించిన మిత్రులందరితో ఓ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలని ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులైన పర్ల శివ, పరుశురాం,వెంకటేష్,సరోజలు సంకల్పించారు. ఇదే మొక్కవోని దీక్షతో వారు అప్పట్లో తమతో పాటు విద్యార్జన చేసిన, వివిధ ప్రాంతాల్లో నివసించే, పలు రకాలు ఉద్యోగాలు,వ్యాపారాల్లో స్థిరపడిన పూర్వ మిత్రుల చిరునామాలు, మొబైల్ నెంబర్లను సేకరించి, రీ యూనియన్ ఏర్పాటుకు రెండు నెలలుగా కష్టపడ్డారు. వారి శ్రమ వృధా పోలేదు. ఆదివారం పర్ల పాఠశాలలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనానికి అప్పట్లో వారికి విద్యా,బుద్ధులు నేర్పించిన గురువులు,పూర్వ విద్యార్థులంతా పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులను వారు డ్రమ్స్ తో, మేళతాళాలతో పాఠశాల ఆవరణలోనికి పూలవర్షం నడుమ, ఆహ్వానించారు. అక్కడ అప్పటికే సిద్ధం చేసిన పెద్ద వేదికపై తమ పూర్వ ఉపాధ్యాయులను ఆసీనులను చేసి, పూలమాలలతో ఘనంగా సత్కరించి,శాలువాలను కప్పి,జ్ఞాపికలను,కానుకలను అందజేసి, పాదాభివందనం చేసి, తమకు వారి పట్ల ఉన్న గౌరవ,ప్రపత్తులను చాటుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆదరాభిమానాలను చూసి, ఆ ఉపాధ్యాయుల్లో తీవ్ర హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎన్నడో...ఇరవై ఏళ్ల కిందట తమ వద్ద చదువుకున్న ఆ పూర్వ విద్యార్థులను చూసి, ఆ ఉపాధ్యాయుల కళ్లలో ఆనందభాష్పాలు...రాలాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోదాదేవి, జ్యోతి, ద్వారకానాథ్ శాస్త్రి, సంపత్, పాండురంగయ్య, సత్యనారాయణ మూర్తి, మల్లిఖార్జున, శ్రీధర్ బాబు, యాసిన, హెచ్.ఎం.సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరిస్తూ, ఒకరినొకరు ఆలింగనాలు చేసుకుంటూ, తాము విద్యను అభ్యసించిన ఆ తరుణంలో తమకున్న గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆపై,డ్యాన్సులతో ఉల్లాసంగా గడిపారు. కష్ట,సుఖాల్లో ఒకరికి ఒకరు తోడు,నీడగా ఉంటామని బాసలు చేసుకుంటూ, ఆనందోత్సాహాలతో స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ, వీడ్కోలు పలికారు.

# అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్ , బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

మనగళం, నంద్యాల :నంద్యాల పట్టణంలోని కేసి కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ ఆఫీస్ భవనంలో అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలో ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు చికిత్స కోసం రావడం జరుగుతుందని. రక్తం దొరకక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా నేతృత్వంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేసి సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమని మంత్రులు ఫరూక్, బీసీలు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి చేరువలో ఉంటుందనే ఉద్దేశంతో సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చెంచులకు,



మత్స్యకారులకు ఎన్నో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్, డిజాస్టర్ పై శిక్షణా కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, డిఇఓ జనార్దన్ రెడ్డి, హాస్పిటల్ సూపరెంట్ డాక్టర్ మల్లీశ్వరి, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ జఫ్రుల్ల, సెట్కూర్ సిఇఓ డాక్టర్ వేణుగోపాల్, డ్రగ్



ఇన్స్పెక్టర్ ఖలందర్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, సెక్రటరీ వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావ్, జాయింట్ సెక్రటరీ మమతా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా, నాగ శేషయ్య, మద్దిలేటి, నాగరాజు, చైతన్య, యాకూబ్, సురేంద్ర, రెడ్ క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310